పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోతుకు సుదర్శన్

కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోతుకు సుదర్శన్ ఆధ్వర్యంలో శుక్రవారం మందమర్రి పట్టణంలోని పాత బస్టాండ్ ఏరియాలో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ గడ్డం వంశీకృష్ణకు కేటాయించడంతో కాంగ్రెస్ నాయకులు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ టికెట్ దివంగత మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి మనవడు ప్రస్తుత శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీకృష్ణకు కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ టికెట్ వచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. దీనికి సహకరించిన పార్టీ అధిష్టానానికి రాహుల్ గాంధీకి, సోనియాగాంధీకి, మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర ఇంచార్జ్ మున్సి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సహకరించిన మంత్రులకు ఎమ్మెల్యేలకు ఎంపీ లకు ధన్యవాదాలు తెలిపారు. వంశీకృష్ణను గెలిపించేంతవరకు పెద్దపల్లి పార్లమెంట్ స్థాయిలో ఉన్నటువంటి నాయకులు కార్యకర్తలు సేవాదళ్ సభ్యులు, యూత్ కాంగ్రెస్, ఐ ఎన్ టి యు సి అందరం కలిసికట్టుగా వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని బీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి జమీల్, మాజీ పట్టణ అధ్యక్షులు మంకు రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేటూరి సత్యనారాయణ, శ్రీనివాస్ ఆలం శంకర్, కడలి శ్రీనివాస్ బత్తుల సతీష్ పాల్గొన్నారు.

హెల్మెట్, సిట్ బెల్ట్ లేకుండా,మద్యం సేవించి, నిర్లక్ష్యంగా వాహనాలు నడుపవద్దు

సిరిసిల్ల ట్రాఫిక్ ఎస్.ఐ రమేష్

రాజన్న సిరిసిల్ల జిల్లా మార్చి 22 వాయిస్ టుడే ప్రతినిధి: రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలో ట్రాఫిక్ ఎస్.ఐ రమేష్ వాహనదారులకు , హెల్మెట్ డ్రైవింగ్, రాంగ్ రూట్, ర్యాష్ డ్రైవింగ్ ,మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనార్థల పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్.ఐ రమేష్ మాట్లాడుతూ ప్రజలు రోడ్ భద్రత,ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని,వాహనం నడిపే సమయంలో హెల్మెట్, సిట్ బెల్ట్ తప్పని సరిగా ధరించాలని, ప్రాణం ఎంతో విలువైనది అని మన మీద మన కుటుంబ సభ్యులు ఆధారపడి ఉంటారని మద్యం సేవించి, నిర్లక్ష్యంగా ,ర్యాష్ డ్రైవింగ్,రాంగ్ రూట్ లో ,అవగాహన రహిత్యంలో వాహనాలు నడుపుతూ ప్రాణాల మీద తెచ్చుకోవద్దని అన్నారు.ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైన్సెన్స్ కలిగి ఉండాలని, మైనర్ డ్రైవింగ్ చేయడం నేరం అని మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వరాదు అని తెలిపారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని కోరారు.

భీమదేవరపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షునిగా మండల సురేందర్

భీమదేవరపల్లి వాయిస్ టుడే మార్చు 22 : హనుమకొండ జిల్లా భీమవరం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ గా ఉన్న మండల సురేందర్ ను భీమదేవరపల్లి బీఆర్ఎస్ మండల అధ్యక్షునిగా నియమించినట్లు మాజీ శాసనసభ్యులు వోడితెల సతీష్ కుమార్, బోయినపల్లి వినోద్ కుమార్ తెలిపారు రానున్న పార్లమెంట్ ఎన్నికలలో వినోద్ కుమార్ గెలుపు కోసం కృషి చేస్తాననిమండల సురేందర్ తెలిపారు.

వ్యవసాయ కళాశాలను సందర్శించిన నాబార్డ్ బృందం

రాజన్న సిరిసిల్ల జిల్లా మార్చి 22 వాయిస్ టుడే ప్రతినిధి :బాబు జగ్జీవన్ రావ్ వ్యవసాయ కళాశాల జిల్లెళ్ల లో నాబార్డు వారి ఆర్థికసాయంతో ఏర్పాటు చేయబడిన ప్రాజెక్టు హైడ్రోపోనిక్స్ డీజీఎం నాబార్డ్ జయ ప్రకాష్, ఏజీఎం నాబార్డ్, పి మనోహర్ రెడ్డి, డి డి ఎం కరీంనగర్ క్లస్టర్ నాబార్డ్ పాల్గొన్నారు. కళాశాలలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాలు మరియు అవగాహన కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీదేవి ప్రాజెక్ట్ ఇన్వెస్ట్ గేటర్లు కే భవ్య శ్రీ, డాక్టర్ ఆర్ సతీష్ ప్రాజెక్టు వివరాలను విపులంగా వివరించారు. ఇలాంటి నూతన ఆవిష్కరణలను రైతుల ముందుకు తీసుకెళ్లేందుకు ప్రాజెక్టు బృందాన్ని నాబార్డ్ వారు అభినందించారు.

పరిశ్రమల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ 22(వాయిస్ టుడే)ప్రైవేటు పరిశ్రమలు, విద్యాసంస్థల్లో జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు వారధి సొసైటీ ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వారధి సొసైటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఇందులో నిరుద్యోగ యువతకు కల్పించిన ఉద్యోగ అవకాశాలు, దీంతోపాటు ప్రభుత్వ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణతో పాటు పలు అంశాలపై కలెక్టర్ చర్చించారు. రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. వారధి సొసైటీ కార్యక్రమాలను మెంబర్ సెక్రటరీ ఆంజనేయులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో అనేక పరిశ్రమలు, విద్యాసంస్థలతో పాటు ఐటి టవర్ ఉందని తెలిపారు. ఇందుకు పరిశ్రమల జీఎం, వారధి సొసైటీ కలిసి నిరుద్యోగ యువతకు పరిశ్రమల్లో ఉపాధి కల్పించే అంశంపై దృష్టిసారించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా ప్రైవేటు ఉద్యోగాలపై యువత దృష్టి సారించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగాల పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని పేర్కొన్నారు. ఇందుకు వారికి సమగ్రంగా శిక్షణ అందించాలని, ఉద్యోగాలు సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందుకు అనుగుణంగా మరోచోట లైబ్రరీ ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మౌలిక వసతులు ఉన్న ప్రభుత్వ భవనంలో ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలపై యువత దృష్టిసారించాలని తెలిపారు. అలాగే మూడు నెలల పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో డిఫరెంట్ ఉద్యోగాలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఉపాధి అవకాశాలు పకడ్బందీగా కల్పిస్తూ, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఔట్సోర్సింగ్ ద్వారా ఉద్యోగాల నియామకం కోసం జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ చైర్మన్ గా, కన్వీనర్ గా జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సారథ్యంలో ఐదుగురు సభ్యులతో కూడిన బృందాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వారధి సొసైటీ మెంబర్ సెక్రటరీ జి ఆంజనేయులు, జెడ్పి సీఈవో శ్రీనివాస్, డీఈఓ జనార్దన్ రావు, డిఐసి జిఎం నవీన్ కుమార్, మెప్మా పీడీ రవీందర్, డి ఆర్ డి ఓ శ్రీధర్, ఎస్సీ డెవలప్మెంట్ డిడి నతానియల్, బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్ అనిల్ ప్రకాష్ కిరణ్, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దేవేందర్ రావు, ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ రామకృష్ణ, స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పోషణ్ పక్వాడ కార్యక్రమం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మార్చి 22: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నీలోజిపల్లి,రామన్నపేట గ్రామలలో అంగన్ వాడి కెంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతల పిల్లల తల్లులు, కమిటి సభ్యులు పాల్గొన్నారు. పిల్లల పుట్టిన రోజు,అక్షరాబ్యాసం చేసారు. ఈ కార్యక్రమంలో నీలోజిపల్లి అంగన్వాడి టిచర్ అవుల లక్ష్మి, అశవర్కర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.రామన్నపేట గ్రామంలో అంగన్ వాడి టీచర్ ఈడుగు విజయ, అశవర్కర్ తిరుమల,వివో, పిల్లల తల్లులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అనధికారిక భూతవ్వకాలు జరిపిన యెడల చట్టపరమైన చర్యలు

అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ షేక్ బిబె

(వాయిస్ టుడే చింతలపాలెం మండల రిపోర్టర్) (22 మార్చి 2024) పులిచింతల ప్రాజెక్టు చింతలపాలెం మండలం వెల్లటూరు తమ్మవరం గ్రామాల కృష్ణ పరివాహ ప్రాంతంలో అనధికారిక భూతవ్వకాలు జరిపినట్లు మా దృష్టికి వచ్చింది దీనివల్ల కాండూర్ లైన్ లో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున ముంపు గ్రామ ప్రజలు అనధికారిక త్రవ్వకాలు జరపకూడదు. పులిచింతల ప్రాజెక్టులో అనధికారిక త్రవ్వకాలు జరిపినచో చట్టపరమైన తగు చర్యలు తీసుకొనబడును.

పార్లమెంట్ ఎన్నికల్లో, స్వేచ్ఛగా ఓటు వేయాలి

పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్...

పెద్దపల్లి జిల్లా: మార్చి 22 (వాయిస్ టుడే) గోదావరిఖని: పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్ ., (ఐజి) ఈరోజు గోదావరిఖని పట్టణం కేంద్రంలో ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తామ ఓటు హక్కు వినియోగించుకునెలా వారిలో నమ్మకం, భరోసా, భద్రత కలిగేలా గోదావరిఖనికి వచ్చిన సీఆర్పీఎఫ్ బలగాలతో గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి గాంధీ చౌక్ మీదుగా లక్ష్మి నగర్ రమేష్ నగర్, తిలక్ నగర్, పరరామ్ నగర్ నుండి జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనకు తావు లేకుండా చేయడంలో భాగంగా స్థానిక పోలీసులు, మరియు %జ¬ాఖీ% బలగాలు ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలందరికీ ఎన్నికల పట్ల భద్రత, భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా సమస్యాత్మక గ్రామాల పై ప్రత్యేక దృష్టి సారించి కమీషనరేట్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, ఎవరైనా అల్లర్లు సృష్టించాలని చూస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ హెచ్చరించారు.పార్లమెంట్ ఎన్నికల లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సీపీ తెలిపారు. జిల్లాలో అక్రమంగా డబ్బు, మద్యం, ఇతర విలువైన వస్తువులు అక్రమ రవాణా అరికట్టేందుకు చెక్ పోస్ట్ దగ్గర, జిల్లా పరిధిలో ఆకస్మికంగా పకడ్బందీగా నాఖబంది, వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., అసిస్టెంట్ కమాండెంట్ పరమానంద్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లు ఇంద్ర సేనా రెడ్డి, రవీందర్, గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ రవీందర్, లింగ మూర్తి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాల సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్రీ , ఫెయిర్ అండ్ పీస్ఫుల్ ఎలక్షన్స్ జరిగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేయాలి

అధికారులు,సిబ్బంది ఎన్నికల కమీషన్ నిబంధనలకు లోబడి పనిచేయాలి

ఎన్నికల నియామావళి ఉల్లంఘనాలపై కఠినంగా వ్యవహరించాలి.

ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియా పోస్ట్లపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల జిల్లా మార్చి 22 వాయిస్ టుడే ప్రతినిధి :లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకొని పోలీస్ అధికారులు,సిబ్బంది నిర్వహించవలసిన విధి విధానాలపై జిల్లా పోలీస్ కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ.శాంతియుత వాతావరణంలో లోక్ సభ ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్క అధికారి ముందస్తు ప్రణాళికతో ముందుకు వెళ్లాలని,ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి పని చేస్తూ,ఎన్నికల నియామావళి ఉల్లంఘనాలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ....

ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ చాల కీలకమైనదని, ఆ ఎన్నికల పక్రియ శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా, పారదర్శకంగా,నిష్పక్షపాతంగా నిర్వహించడంలో ప్రతి ఒక్కరూ సమిష్టిగా విధులు నిర్వహించాలని, ఎన్నికల సందర్భంగా పోలింగ్ రోజూ, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ తరువాతి రోజు పోలీస్ సిబ్బంది నిర్వహించవలసిన విధుల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు.ఎన్నికల సందర్భంగా ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ, గత ఎన్నికలలో నేర చరిత్ర ఉన్నవారు, రౌడీషీటర్లు, ఎన్నికల్లో శాంతికి విఘాతం కలిగించే వారి జాబితా సిద్ధం చేసుకోని వారికి కౌన్సిలింగ్ నిర్వహించి సంబంధిత అధికారుల ముందు బైండోవర్ చేయాలన్నారు.ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఓటర్లను ప్రలోభపరిచేలా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తూ, ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తూ అక్రమ నగదు,మద్యం,ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ లో వాహనాల తనిఖీ, డైనమిక్ చెక్ పోస్ట్ లు పెట్టి ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు వల్నరబుల్ పోలింగ్ ప్రాంతాలకు గుర్తింపు పట్ల స్పష్టత ఉండాలని, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని గత ఎన్నికల్లో అమలు చేసిన గుడ్ ప్రాక్టీస్ ను అమలు చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణకు ముందే ఈ విధం అయినా ప్రణాళిక సిద్ధం చేసుకోవడం వల్ల ఎన్నికల నిర్వహణ మరింత సులభతరంగా ఉంటుందని అన్నారు.

ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియా పోస్ట్లపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి

లోక్ సభ ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు, యువత సోషల్ మీడియా వినియోగం విషయంలో జాగ్రత్తగా ఉండాలని,సోషల్ మీడియా పై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని సూచించారు. విద్వేషాలు రెచ్చగొట్టేలా, ప్రజలను తప్పుదోవ పట్టించేలా వచ్చే ప్రకటనలు, చిత్రాలు షేర్ చేయవద్దని కోరారు. అనవసర మెసేజ్లు పెట్టి ఇబ్బందులకు గురి కావద్దని సూచించారు. యువత కేసులపాలై జీవితాలు నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. కేసులు అయితే వారి భవిష్యత్తు కూడా ఎంతో ఇబ్బంది అవుతుందని ఎస్పీ తెలిపారు.ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు,సి.ఐ లు ,ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.